RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 362 | పేజీలు : 4 | వెల: రూ : 2 | బుధవారం , 22- మే 2024

# పారిశ్రామిక అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలి

## అధికారుల సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడేలా విధానాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు సంబంధించి మంగళవారం అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులు సీఎం కు వివరించారు. టెక్స్ టైల్స్ కు సంబంధించి రాష్ట్రంలోని పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్ పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తుమన్నామని సీఎంకు వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ దేశాల్లో ది బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు.

# జూన్ మొదటి వారంలో తెలంగాణకు నైరుతి



హైదరాబాద్ : జూన్ మొదటి వారంలో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. ఈ నెలఖారునే కేరళను రుతుపవనాలు తాకనున్నాయి. అక్కడి నుంచి ఏపీలోని రాయలసీమ మీదుగా తెలంగాణను చేరుకోవడానికి కనీసం అయిదారు రోజుల సమయం పడుతుంది. అంటే 5-8 తేదీల మధ్య పవనాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. కొంత ఆలస్యమైతే జూన్ రెండో వారంలో రాష్ట్రమంతటా విస్తరిస్తాయని వాతావరణశాఖ నిపుణులు సూచిస్తున్నారు. గతేడాది కేరళకే జూన్ 11న వచ్చాయి. తెలంగాణలో విస్తరించే సమయం 20వ తేదీ దాటిన విషయం తెలిసిందే. మహాసముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులన్నీ సానుకూలంగా ఉండడంతో ఈ ఏడాది నైరుతి రుతువపనాలతో సాధారణ వర్షపాతం నమోదవుతుందన్న అంచనాలున్నాయి. నైరుతి రుతుపవన గమనం ఆశాజనకంగా ఉందని జూన్ 11వ తేదీలోపే రాష్ట్రానికి వస్తాయన్న అంచనాలు ఉన్నాయని వాతావరణ శాస్త్రవేత్త శ్రావణి వివరించారు.

# అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం.



ప్రపంచ దేశాల్లో మన తెలుగువాళ్లు సత్తా చాటుతూనే ఉన్నారు. అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం దక్కింది. తాజాగా.. విజయవాడకు చెందిన జయ బాడిగ అనే తెలుగు మహిళ.. అమెరికా కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. దాంతో.. కాలిఫోర్నియాలో ఓ కోర్టు జడ్జిగా అపాయింట్ అయిన తొలి తెలుగు వ్యక్తిగా అరుదైన ఘనత సాధించారు. అమెరికా కోర్టులో జడ్జిగా భారతీయ మహిళను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కాలిఫోర్నియాలోని శాక్రమెంటో సుపీరియర్ కోర్టు జడ్జిగా విజయవాడకు చెందిన జయ బాడిగను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏపీ నుంచి ఈ పదవికి ఎంపికైన తొలి మహిళగా బాడిగ జయ గుర్తింపు పొందారు. కృష్ణాజిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణ కుమార్తె అయిన జయ ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ పూర్తి చేసిన తర్వాత అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. విజయవాడలో ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన జయ బాడిగ.. 1991 నుంచి 1994 వరకూ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్నారు. సైకాలజీ, పొలిటికల్ సైన్స్‌లో బీఏ పూర్తి చేశారు. ఆ తర్వాత.. అమెరికా వెళ్లిన ఆమె.. బోస్టన్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్ విభాగంలో ఎంఏ, శాంటా క్లారా యూనివర్సిటీ నుంచి లా పట్టా పొందారు. 2009లో కాలిఫోర్నియా స్టేట్ బార్ ఎగ్జామ్ క్లియర్ చేసిన జయ బాడిగ.. పదేళ్లకు పైగా న్యాయవాద వృత్తిలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేశారు.

# కోర్టు ఉత్తర్వులు లేకుండానే విపక్ష నేతలను జైల్లో పెడుతున్నారు : మోదీపై కేజ్రీవాల్ ఫైర్



జారండ్ మాజీ సీఎం హేమంత్ సొరేన్‌ను ఏ కోర్టు దోషిగా నిర్ధారించకపోయినా ఆయనను జైలులో ఎందుకు ఉంచారని ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మోదీ సర్కార్‌ను నిలదీశారు. దర్యాప్తు జరుగుతున్న సమయంలో సొరెన్‌ను నిర్బంధించారని అన్నారు. ఇది మోదీ గూండాగిరీ కాదా అని ప్రశ్నించారు. జార%ండ్‌లోని జంషెడ్‌పూర్‌లో సోమవారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ర్యాలీని ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడారు. తనకు వ్యతిరేకంగా ఏ కోర్టు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోయినా తనను జైలుపాలు చేశారని మండిపడ్డారు. రేపు మరొకరు ఎవరినైనా జైల్లో పెట్టవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. జార%ండ్‌లోని మొత్తం 14 స్థానాలనూ విపక్ష ఇండియా కూటమి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక జంషెడ్‌పూర్‌లో సభ ముగిసిన అనంతరం సభా స్థలిలో ఏర్పాటు చేసిన డ్రమ్స్‌ను కేజ్రీవాల్ మోగించారు.

# తెలంగాణ దశాబ్దిపై కేటీఆర్ ఆసక్తికర ట్వీట్..!



వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో సకల జనులు ఉవ్వెత్తున ఉద్యమించడంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది. ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపిస్తూ అన్ని రంగాల్లో తెలంగాణను ముందుకు నడిపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు 'ఎక్స్' (ట్విట్టర్)లో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. 'ఇది తెలంగాణ దశాబ్ది' అంటూ స్పందించారు. ఆరున్నర దశాబ్దాల పోరాటం మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు, వేల బలిదానాలు, త్యాగాలు. బిగిసిన సబ్బండ వర్గాల పిడికిళ్లు.. ఉద్యమ సేనాని అకుంఠిత, ఆమరణ దీక్ష. ఉద్యమం విజయతీరాలకు చేరి స్వరాష్ట్రం సాక్షాత్కారమైందని గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడే ప్రజాపాలకుడిగా స్వతంత్ర భారతదేశం ముందెన్నడూ చూడని సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధి నమూనాను ఆవిష్కరించారని కొనియాడారు. పల్లె, పట్నం తేడా లేకుండా ప్రగతి రథం పరుగులు తీసిందని.. ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి ఐటి ఎగుమతుల దాకా రికార్డులు బద్దలయ్యాయన్నారు. అందరి మద్దతుతో నీళ్ళిచ్చి కన్నీళు తుడిచామని. నిరంతర కరెంటిచ్చి వెలుగులు నింపామన్నారు. రైతన్నల, నేతన్నల, కష్టజీవుల కలత తీర్చినం. కడుపు నింపామన్నారు. వృద్ధులకు ఆసరా అయ్యామని. ఆడబిడ్డలకు అండగా నిలిచామన్నారు. సకల జనుల సంక్షేమానికి తెలంగాణను చిరునామా చేశామన్నారు. గుండెల నిండా జై తెలంగాణ నినాదం నింపుకొని మన భాషకు పట్టం గట్టామన్నారు. మన బతుకమ్మ, మన బోనం సగర్వంగా తలకెత్తుకున్నామని.. గంగా జమునా తెహజీబ్‌కు సాక్షీభూతంగా నిలిచామన్నారు. అవమానాలు, అవహేళనల ఎదుర్కొన్న గడ్డ మీదనే తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని అంబరమంత ఎత్తున ఎగరేశామన్నారు. కేసీఆర్ పాలన సాక్షిగా ఇది తెలంగాణ దశాబ్ది.. వెయ్యేళ్ళయినా చెక్కుచెదరని

# తొలి భారత అంతరిక్ష యాత్రికుడిగా గోపి తోటకూర రికార్డ్.. అభినందించిన వైఎస్ఆర్‌సీపీ



తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకుంటున్నారు. మన దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో కూడా ఫేమస్ అవుతున్నారు. ఇప్పుడు మరో తెలుగు వ్యక్తి సరికొత్త రికార్డ్ సృష్టించాడు. అంతరిక్షయానంతో చరిత్ర లిఖించాడు. ఇప్పటివరకు ఎంతోమంది విదేశీయులు వివిధ మిషన్ల ద్వారా అంతరిక్షంలోకి వెళ్లారు. కానీ.. తెలుగువారు ఎవరూ అంతరిక్షంలో అడుగుపెట్టలేదు. ఆ లోటును తీర్చారు మన తెలుగు వ్యక్తి. గోపిచంద్ తోటకూర అనే వ్యక్తి తొలిసారి అంతరిక్షంలోకి వెళ్లి రికార్డు సృష్టించాడు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ



**నేరాల కట్టడికే కార్డెన్ సెర్చ్**

గూడూరు వాస్తవ తెలంగాణ :శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతి జిల్లా నూతన ఎస్పీ హర్ష వర్ధన్ రాజ్ ఆదేశాల మేరకు పోలీసు బలగాలతో కలిసి ఆయన గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్, ప్రశాంతి నగర్, ఇందిరమ్మ కాలనీ, టిడ్కో నివాస ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్డన్ సెర్చ్ లో భాగంగా ఆయా ప్రాంతాలోని ముఖ్యమైన కూడళ్లు, గ్రామ శివారులు, అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్ళు, పలు షాపులు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, రికార్డులు లేని వస్తువులు, వాహనాలు గుర్తించేందుకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానం ఉన్న వ్యక్తులను ఆరా తీశారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గూడూరు డీఎస్పీ ఎం. సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు భద్రత కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. గ్రామం, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు ఆశ్రయం పొందినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ప్రతి వీధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు

మిగతాది 2 లో..

# ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి డాక్టర్ బండి శ్యామసుందరరావు



**లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు పొందిన మయూరి శ్యామ్ యాదవ్**
**-ఈ అవార్డ్ తో నా బాధ్యత మరింత పెరిగింది-మయూరి శ్యామ్ యాదవ్**

గూడూరు, వాస్తవ తెలంగాణ : గూడూరు శ్రీకృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సిసి మెంబెర్ రొటేరియన్ డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) కి ఆయన చేసిన ప్రజాపాయోగా సేవ,సామాజిక మరియు కోవిడ్-19 సమయంలో విరివిగా సామాజిక,సేవ కార్యక్రమాలు చేసినందుకు గాను 'ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నందు 'లైఫ్ టైం అచీవ్మెంట్' అవార్డ్ పొందడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ 2006వ సంవత్సరం నుంచి నేను ఈ సేవ కార్యక్రమాలు చేస్తున్నానని,ఈ అవార్డ్ రావడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అదే సమయంలో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రెసిడెంట్ నీలం, ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ నరేంద్ర గౌడ్ లకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అదేవిధంగా ఆ దేవదేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు ఆశీస్సులతో నా తల్లిదండ్రులు కీ.శే.బండి వనమ్మ,కృష్ణయ్య దీవేనలు నా సతీమణి మహేశ్వరి మరియు కుటుంబ సభ్యులు అలాగే మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మంటపం సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయగలతున్నానని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు.

# రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన నెమలి అనిల్ కుమార్





మల్లాపూర్, మే 21 ( వాస్తవ తెలంగాణ ): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి పురస్కరించుకొని మల్లాపూర్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ నాయకులు కార్యకర్తలు కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీలకు కేంద్ర నిధులు నేరుగా పంచాయితీ ఖాతాలకు వచ్చే విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ కే దక్కుతుందని అన్నారు. దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూడా రాజీవ్ గాంధీకి దక్కుతుందని, దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం రాజీవ్ గాంధీ ఆశయాలను నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ వాదులపై ఉందని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం గాంధీ కుటుంబం అని,కాంగ్రెస్ పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భారతదేశంలో సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించడానికి రాజీవ్ గాంధీ పునాదులు వేశారు: మందముల పరమేశ్వర్ రెడ్డి





రామంతపూర్, మే 21( వాస్తవ తెలంగాణ ): రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకుపోవడానికి ఆనాడు చేపట్టిన కార్యాచరణలో భాగంగానే ఈరోజు భారతదేశం సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించడానికి కారణమైందన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ స్వరాజ్యం తేవడానికి కూడా నేరుగా ఢిల్లీ నుండి పల్లె వరకు నిధులను తీసుకురావడానికి కార్యాచరణను తీసుకున్నటువంటి గొప్ప వ్యక్తి, పల్లెలు బాగుండాలని ఆశించినటువంటి వ్యక్తి రాజీవ్ గాంధీ అని అటువంటి వ్యక్తికి కొనియాడి నివాళులు అర్పించడం మన బాధ్యత అని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శాంతిని కాపాడడానికి కాంగ్రెస్ కార్యకర్తలు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ వర్ధంతిని ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటించాలని, ఆయన అడుగుజాడల్లో నిడవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ,ఎస్ .సి . సెల్ ,బి సి సెల్ నాయకులు యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రమ సంబంధం పై భర్తను నిలదీసిన భార్య

## గొంతుపై కాలుతో తొక్కి భార్యను చంపిన భర్త



ఉప్పల్, మే 21 ( వాస్తవ తెలంగాణ ): అక్రమ సంబంధం పై నిలదీసిన భార్యను భర్త కడతేర్చిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకు కాలనీలో జరిగింది. ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగాంకు చెందిన భూక్యా రమేష్(34) సిద్దిపేటకు చెందిన కమల(29)కు 2016లో వివాహం జరిగింది. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. వేసవి సెలవులు కావడంతో పిల్లలు జనగాంలో ఉంటున్న నానమ్మ దగ్గరికి వెళ్లారు. భూక్యా రమేష్, కమల కొన్ని సంవత్సరాల నుంచి ఉప్పల్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్ పక్కన నివాసం ఉంటున్నారు. భార్యాభర్తలిద్దరూ హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ లో పని చేస్తున్నారు. అయితే భర్తపై అనుమానంతో కొన్ని నెలల నుంచి తరచూ గొడవలు అవుతున్నాయి. నిన్న మధ్యాహ్నం నుంచే పెద్ద ఎత్తున గొడవలు అవడంతో ఇంటి నుంచి ఇద్దరు బయటికి వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వచ్చారు. రాత్రి సమయంలో మాటమాట పెరిగి చేయి చేసుకున్నారు. భర్త చేయి చేసుకునే క్రమంలో వెనక్కి నెట్టడంతో భార్య కింద పడిపోయింది. అయితే భర్త తన కాలుతో భార్య గొంతుపై బలంగా తొక్కి చంపేశాడు. అనంతరం తన ద్విచక్ర వాహనంపై సుమారు 12 గంటల సమయంలో ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి నిందితుడు రమేష్ లొంగిపోయాడు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నేడు హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**– విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎం. రాంరెడ్డి**

హబ్సిగూడ, మే 21 ( వాస్తవ తెలంగాణ ):శాఖపరమైన మర మ్మత్తుల కారణంగా ఈనెల 22 వ తేదీ బుధవారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి రవీంద్ర నగర్ ఫీడర్ సీట్ నెంబర్ 8 సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో జెఎస్ఎన్ కాలనీ ఎస్ ఎస్ నగర్, మహేశ్వరి నగర్, రవీంద్ర నగర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు . అలాగే 11 కె.వి హెచ్ఎంటి నగర్ ఫీడర్, ఎన్జీఆర్ఐ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో హైకోర్టు కాలనీ, బ్యాంకు కాలనీ, హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ 2 నుండి 12 వరకు, బాపూజీ నగర్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఏ ఈ ఎన్ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.



# మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు





కాప్రా, మే 21( వాస్తవ తెలంగాణ ): మీర్పేట్ హెచ్ బి కాలనీ అధ్యక్షులు పోలేపక అంజయ్య గారి , జలగం వెంకటేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిధిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ,ఎస్ .సి . సెల్ ,బి సి సెల్ నాయకులు యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడునీ సన్మానించిన : మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా



తూప్రాన్ మండలం మాల్కపూర్ గ్రామంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా జిన్న కృష్ణ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా మంగళవారం రోజున గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి వారి స్వగృహంలో కలిసిన జిన్నా కృష్ణను శాలువతో సత్కరించి అభినందించారు, గ్రామ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా గ్రామ%శీ%లో కాంగ్రెస్ పార్టీని మరింతబలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మల్కాపూర్ వైస్ ప్రెసిడెంట్ దరావత్ బన్నీ, యూత్ వైస్ ప్రెసిడెంట్ మన్నే భాస్కర్,ముఖ్య సలహాదారుడు జిన్నా స్వామీ, క్యాషియర్ పల్లెపాటి అశోక్ , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె తిరుపతి, కార్య నిర్వహణ అధ్యక్షుడు బట్టి కాడి స్వామీ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు జిన్నా నర్సింలు,ఎస్ సి సెల్ పల్లేపటి శేఖర్, ఎస్ టి ఎల్ దరవత్ లక్ష్మణ్, గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులూ తదితరుల పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

కోవాలని స్థానికులకు సూచించారు. ఒక సీసీకెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కేసు నమోదు చేస్తామన్నారు. యువత మత్తుకు బానిస కావొద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామానికి వస్తే 100 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చినవారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని సూచించారు. ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదగాలని యువతకు ఆకాంక్షించారు. వాహనచోదకులు ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు ఆయన వెంట సీఐలు రవి కిరణ్, వేణు గోపాలరెడ్డి, ఎస్ఐలు మనోజ్, అంజిరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెండు రోజులు మంచినీటి సరఫరా బంద్



ఉప్పల్, మే 21 ( వాస్తవ తెలంగాణ ): హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డివిజన్ 14 ఉప్పల్ సబ్ డివిజన్ పరిధిలో లీకేజీల మరమ్మతుల కారణంగా ఆయా కాలనీలకు రెండు రోజులు మంచినీటి సరఫరా ఉండదని ఉప్పల్ సబ్ డివిజన్ డీజీఎం బైళ్ళ రజనీకాంత్ ఒక ప్రకటనలు తెలిపారు. వెంకటేశ్వర కాలనీ, మాస్టర్ ఛెఫ్, రాజ్యలక్ష్మి థియేటర్ ప్రాంతంలో లీకేజీల మరమ్మత్తులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే మంచినీటి సరఫరా యధావిధిగా ఉంటుందని వివరించారు. సూర్యనగర్, రాజ్ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాలకు రెండు రోజులపాటు నీటి సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు. ప్రజలు తమతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సంగారెడ్డి ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని శ్రీనగర్ లోని శ్రీశ్రీశ్రీ నరసింహ స్వామి దేవాలయంలో జయంతి వేడుకలు జరిగాయి. నాయి కోటి రమేష్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల మామిడి పండ్లు రసాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు చేశారు అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అర్చకులు వేదమంత్రాలతో జరిపించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి గారు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో శ్రీనగర్లోని పట్టణ ప్రజలు అందరూ హాజరై పీఠాధిపతి ముందు వేదమంతా ఆచార్నాలతో అందరు కలిసి పూజలు చేశారు.. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.

# సంగారెడ్డి కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



సంగారెడ్డి వాసో తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసించారు టిపిసిసి కార్యదర్శి తో పాజి అనంత కృష్ణ మాట్లాడుతూ దేశంలో సంస్కరణ తీసుకువచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. మాజీ పీఎం గాంధీ 1991 మే 21న తమిళనాడులోని పెరంబుదూరులో ఆయన లిటిల్ సభ్యులు బెల్ట్ బాంబుతో చంపారు. ఆరోజు 22 ఏళ్ళ యువతి రాజు మెడలో దండ వేసి పాదాలను తాకారు అనంతరం ఆ యువతి ముందుకు వంగి బాంబును పేల్చారు వెంటనే చెప్పులు చిల్లులు పడేలా పెద్ద శబ్దంతో పాటు లేచింది. రేపు బాటలో రాజు శరీరం ముక్కలు ముక్కలుగా ఎగిరిపోయింది ఈ ఘటనలో రాజు అక్కడికక్కడే మరణించారు. కావున మనము మే 21న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు చేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జార్జి నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ వేసవి శిబిరం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి శిబిరం ముగింపు కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు క్రైమ్. పి వేణుగోపాల్ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు కార్యక్రమంలో క్రికెటర్ జిల్లా కార్యదర్శి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ఖాళీగా ఉన్నప్పుడు ఎండాకాలం క్రికెట్ ఆడటం ఆరోగ్యానికి మరియు వారి నైపుణ్యానికి మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని తెలిపారు ఆటలతో పాటు మానసిక ఉల్లాసం కూడా మెరుగుపడుతుందని తెలిపారు విద్యార్థులు ఎండాకాలం ఖాళీగా ఉన్నప్పుడు క్రికెట్ అనే



కాకుండా ఇతర ఆటలను కూడా నేర్చుకుని ఆరోగ్యంగా ఉండాలని క్రైమ్ డీటెయిల్స్ వేణుగోపాల్ తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ మరియు అర్థశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ, అమలుపరుస్తున్న కార్యక్రమాలలో స్వచ్ఛభారత్ ఒకటని, ఈ కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ అన్ని విభాగాలను ఇందులో భాగస్వామ్యం చేయడము జరుగుతున్నదని తెలిపినారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ, ఆరోగ్యవంతమైన జీవన విధానానికి అవకాశం ఉంటుందని, పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపినారు. ఇందులో భాగంగా కళాశాలలో గ్రీన్ లైబ్రరీ, బొటానికల్ గార్డెన్, కళాశాల పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి చెత్తాచెదారాన్ని తొలగించి వేయడం జరిగిందని, అదేవిధంగా ప్లాస్టిక్ పర్యావరణానికి హాని కలిగిస్తుంది అనే ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ వ్యర్థాలను కూడా తొలగించడం జరిగిందని తెలిపినారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పై అందరూ దృష్టి పెట్టాలని, అప్పుడే స్వచ్ఛభారత్ నిర్మించగలుగుతామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ సిద్ధులు డాక్టర్ అభిజిత్ అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# నీచేతి వ్రాత మార్చును తలరాత

శ్రీ సాధన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నాయిని రాజగోపాల్

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్ : చేతిరాత బాగుంటే ఏరంగంలోనైనా ఉద్యోగం ఉపాధి ,అవకాశాలు పొందేందుకు సావకాశంగా ఉంటుందని ,మనం రాసే ఏ పరీక్షల్లోనైనా చేతివ్రాత బాగుంటే మార్కులు ఎక్కువగా సాధించేందుకు అవకాశం ఉంటుందని ,శ్రీ సాధన డిగ్రీ కళాశాల(చేగుంట) ,కరస్పాండెంట్ నాయిని రాజగోపాల్ అన్నారు .మంగళవారం కళాశాలలో నిర్వహించిన చేతి వ్రాత నైపుణ్య శిక్షణ శిబిరంలో పాల్గొని, ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు .గత నెల 25వ తేదీ నుండి ఈ నెల 10వ తేదీ వరకు కళాశాలలో చేతివ్రాత శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో నాలుగు గ్రామాల నుండి 30 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొని, తెలుగు ఇంగ్లీష్ అంకెల చేతి వ్రాత శిక్షణను పొందారు. హైదరాబాదు నుంచి ప్రముఖ చేతిరాత నిపుణులు(కాలిగ్రఫీ) శ్రీనివాస్ శిక్షణ అందించారు .వేసవి సెలవుల్లో



సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థుల చేతివ్రాతలో నైపుణ్యం ,పొందేందుకు శిక్షణ శిబిరం ఎంతో దోహద పడిందని మారుమూల గ్రామాల్లో విద్యార్థిని విద్యార్థులకు ,చేతివ్రాతలో నైపుణ్యం పెంచేందుకు ఈ శిబిరం ఎంతో దోహద పడిందని అన్నారు .శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు తమ చేతిరాతను ఈ రకంగా కూడా మార్చుకోవచ్చునానే ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు .చేతిరాత నైపుణ్య శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ నాయిని రాజగోపాల్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి నిరోషా ,సిబ్బంది తదితరులు ,పాల్గొన్నారు.



# మెదక్ లో కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయం

### మండల ఫిషర్ అధ్యక్షులు సోమ వెంకటేష్

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్ :మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం లో నేడు మండల ఫిషర్ అధ్యక్షుడు సోమా వెంకటేష్ తన సగృహం లో మాట్లాడుతూ, ఈసారి మెదక్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఈసారి గెలుపు ఖాయం అని అన్నారు. మరియు మండలం లో ఈ సారి మన ముదిరాజ్ బిడ్డా కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని నిలబెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ సారి లక్ష మెజారిటీ తో గెలుస్తారు అని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు సెవా లాల్ అధ్యక్షులు ఆగం, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కురుమ లక్ష్మి, తదితరులు సినియర్ నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు అద్వానంగా డ్రైన్

సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని కేంద్రమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది ఏడాదికితం ఇక్కడ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించారు. డ్రై చేను వ్యవస్థ ఏర్పాటు చేయలేకపోవడంతో ఇండ్ల ముందే మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తుందని స్థానికులు తెలిపారు. ప్రజెంట్ వ్యవస్థ ఇండ్లముద్దు మురుగునీరు ఉండటంవల్ల పిల్లలకు అనేక రకమైన వ్యాధులు వ్యాపిస్తున్నాయని రూమ్లో వాసులు చెప్పారు ఇలాంటి వ్యవస్థను బాగు చేయాలని అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మించాలని కోరుతున్నారు.



# ఎఫ్ ఆర్ ఎస్ లో మామిడి పండ్ల పొల పరిశోధన

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి లోని ఫల పరిశోధన కేంద్రంలో మామిడిపండ్ల ప్రదర్శన జరిగినది. పలా పరిశోధన కేంద్రం కు రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డాక్టర్ నీరజ ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. మామిడి పళు ్ళ సంగారెడ్డి ఎఫ్ ఆర్ ఎఫ్. వివిధ రకాల పనుల ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉ ద్యానవన శాఖ జిల్లా అధికారి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సంగారెడ్డి లోని ఎఫ్ ఆర్ ఎస్ లో వివిధ రకాల పనులు ఉంటాయని ఆయన తెలిపారు.



# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సుదర్శన హోమం అభిషేకాలు.



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రామాలయం సమీపంలో వెలసిన అతి పురాతన శ్రీ కూర్మనారసింహస్వామి దేవాలయంలో గత రెండు రోజులుగా పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజు స్వామివారి అభిషేకం హనుమాన్ ఆకు పూజ చందన విలేఖన-ము సుదర్శన హోమం పూజా కార్యక్రమాలను అర్చకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో మరియు నిర్వాహకులు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ సమక్షంలో కూర్మానసింహస్వామి 41 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఘన చరిత్ర గల దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వారి కోరికలను తీర్చుకుంటున్నారు 22వ తేదీ బుధవారం ఉదయం హోమము 10 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపాకటాక్షాలు స్వీకరించి అనంతరం మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చూర్ణం విద్యాసాగర్ అహోబిలం హరి ప్రసాద్, కంటాయపాలెం వేణుగోపాల్ గడ్డం ప్రశాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ అక్రమంగా రిఫీలింగ్ కేంద్రం నిర్వాహకులపై కేసు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గురు నగర్ కాలనీలో వెంకటరమణ వ్యక్తి తన ఇంట్లో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ద్వారా అక్రమంగా రిఫీలింగ్ పాల్పడుతున్నాడని సమాచారం మేరకు సదాశివపేట సిఐ మహేష్ గౌడ్ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా అక్రమ వ్యాపారం బయటపడింది ఈ నేపథ్యంలో 7 గ్యాస్ సిలిండర్లు పరికరాల స్వా-ధీనం చేసుకున్నారు అక్రమ గ్యాస్ రిఫీలింగ్ వ్యాపారం నిర్వహిస్తున్న వెంకటరమణ రాములు పై కేసు నమోదు చేసినట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపా రు






# త్రివేణి రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట: మద్దికుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన త్రివేణి రెస్టారెంట్ ను ఎమ్మెల్యే చింతల్ ప్రభాకర్ సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పటేల్ ప్రారంభించారు ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్య మైన రుచికరమైన శుభ్రమైన భోజనాన్ని పంపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మేడ్చల్ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీరప్ప కళ్యాణ మహోత్సవం కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని శ్రీ బీరప్ప కామరాతి దేవి ఆలయంలో స్వామివారి జాతర మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. మేడ్చల్ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీరప్ప - కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది, ఒగ్గు పూజారులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప స్వామి కామరాతి దేవతల కళ్యాణ వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేశ్(జంగయ్య) యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్ చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. కురుమ సంఘం నాయకులు వారిని సన్మానించి జ్ఞాపికలు ఆందజేశా-రు. వేడుకల్లో వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ. కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు)ముదిరాజ్,కౌడే మహేష్ కురుమ,పెంజర్ల స్వామి యాదవ్,బత్తుల శివకుమార్ యాదవ్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి రామన్నగారి మణికంఠ గౌడ్ బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్,పాలకుర్తి రాఘవేందర్ గౌడ్,సాటే నరేందర్ వంజరి, పానుగంటి రవీందర్,కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి. కురుమ సంఘం సభ్యులు కౌడే భిక్షపతి కురుమ,గౌర్ల ఎర్ర బీరప్ప కురుమ, కౌడే సత్తయ్య కురుమ. మైల మల్లేష్ కురుమ,ఒగ్గు శంకర్ కురుమ,కౌడే నరేందర్ కురుమ. గౌర్ల మల్లేష్ కురుమ,మైల మహేందర్ కురుమ,వడ్డేపల్లి నర్సింహ్మా కురుమ మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి. మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కొండం ఆంజనే-యులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ, బీ ఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీ అన్ని రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులు నాయకులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రత్న, భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: భారత రత్న,భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం ఈ రోజు మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ప్రక్కన కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పిన్న వయస్సు లో భారత దేశ ప్రధాన మంత్రిగా పని చేసారని,భారత దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాన్ని మొదటగా దేశంలో అమలు పర్చిన ఘనత రాజీవ్ గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ నడికొప్పు నాగరాజు ముదిరాజ్(చాపరాజు), కౌడే మహేష్ కురుమ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం



సత్యనారాయణ, (ఎన్ స్ యు ఐ) నాయకులు లవంగు రాకేష్ వంజరి, గుండ శ్రీధర్ కురుమ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్, సుదర్శన్ రెడ్డి శ్యాంరావు, వరదా రెడ్డి,రంజిత్ వరున్,విజయేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ చాలెంజ్ కార్యక్రమానికి భారీగా స్పందించిన ఖేడ్ ఆర్టీసీ ఉద్యోగస్తులు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 21 వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆర్టీసీ కార్యాలయంలో మంగళవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య, అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, ఆధ్వర్యంలో గ్రాండ్ హెల్త్ చాలెంజ్ రెండోసారి నిర్వచించడం జరిగింది.ఈ హెల్త్ చాలెంజ్ కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ డైరెక్టర్లు, కండక్టర్లు, మెకానిక్ లు ఆర్టీసీ కార్మికులు బృందం సూపర్వైజర్ లు హెల్త్ టెస్టులు చేసుకున్నారు.అనంతరం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ... మూడు రోజులుగా పాటు ఆర్టీసీ ఉద్యోగులకు 13 రకాల హెల్త్ టెస్టులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి ఆరోగ్యంగా ఉండాలని అనేది ఆర్టీసీ ఎండీ సజ్జనార్ లక్ష్యం అని సూచించారు.తదుపరి ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపిన ప్రకారం మంగళవారం రోజు నాటికి 110 మంది ఆర్టీసీ ఉ ద్యోగస్తులకు హెల్త్ టెస్టులు చేయడం జరిగిందని ఇంకా రెండు రోజులు పూర్తిగా కంప్లీట్ అవుతుందని పేర్కొన్నారు.

# మేడ్చల్ గుర్రాల శివకుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: పద్మావతి హోమ్స్ గోకుల్ నగర్ తన నివాసంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గుర్రాల విజయ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అభినందన్ కుమార్,ధాత్రిక వినయ్ కుమార్, కందిబోయిన చంద్రశేఖర్,మురళీకృష్ణ , కీర్తి సౌమ్య రంజన్ దాస్,అక్షయ్ కుమార్, తిగ్గుల కృష్ణరెడ్డి, వెంకట్ యాదవ్, మైపాల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఈ రోజు కీసర మండల ప్రాంతాలలో కరెంటు కూ అంతరాయం

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కీసర మండలం అహ్మద్ గుడా,మరియు కుషాయిగూడ సబ్ స్టేషన్ 34/11కేవీ పరిధిలో మరమత్తులు మరియు చెట్ల కొమ్ములు తొలిగించే క్రమంలో రాంపల్లి సబ్ స్టేషన్ లలో ఈ ఉదయం 11: 00గంటల నుంచి మధ్యాహ్నం 1: 00గంటల వరకూ కరెంట్ కూ అంతరాయం వుంటుంది అని సంబంధిత అధికారులు తెలిపారు.అలాగే బొగారం 11కేవీ ఫీడర్ మరమత్తులు వల్ల 33/11కేవీ కీసర పరిధిలో షాట్ డౌన్ కారణం తొ మధ్యాహ్నం 2:00నుండీ 5:00 వరకూ కరెంటు కూ అంతరాయం ఉంటుందీ అని సంబంధిత అధికారులు తెలిపారు. మురళీ కృష్ణ 9440813184. కీసర సెక్షన్ టీయస్ ఏస్ పిడిసిఎల్.

# గిరిజన బిడ్డ విజయలక్ష్మి కిడాక్టరేట్ బిరుదు



కూసుమంచి వాస్తవ తెలంగాణ : గిరిజన బిడ్డ విజయలక్ష్మి కు డాక్టరేట్ మండల వాసి విజయలక్ష్మి కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ సామాజిక ఉద్యమ నాయకురాలు విజయలక్ష్మి కు ఉ స్మానియా డాక్టరేట్ కూసుమంచి మండలం గైగోళ్లపల్లి పంచాయతీ పరిధిలోని హత్యతండాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిరిజన నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ గారి సతీమణి, సామాజిక ఉద్యమ నాయకురాలు విజయలక్ష్మి గారికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్య శాస్త్ర విభాగంలో డా. ధర్మా నాయక్ గారి పర్యవేక్షణలో "తెలంగాణ రాష్ట్రంలో మీ-సేవా యొక్క సర్వీసుల ద్వారా వినియోగదారుల సంతృప్తి" అనే అంశం మీద చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. బోడియతండాలో ఒక వ్యవసాయ కుటుంబంలో భూక్య లాడియా వీరమ్మ దంపతులకు జన్మించిన భుక్యా విజయలక్ష్మి ప్రాథమిక విద్యను బోడియతండా ప్రభుత్వ పాఠశాలలో, ఉన్నత విద్యను 10 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్తూ వస్తూ కూస-ుమంచి మండల కేంద్రంలోని ప్రజ్ఞ స్కూల్ లో, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు ఖమ్మంలోనే వాణి జూనియర్ కళాశాల, ఆర్.జె.సి డిగ్రీ కాలేజీలో పూర్తి చేశారు. ఆ తర్వాత నిజాం కాలేజీ హైదరాబాద్ లో ఎం.కాం. పిజిను అభ్యసించి ఉస్మానియా యూనివర్సిటీలో లైబ్రరీ సైన్స్ డిగ్రీ కూడా సాధించారు. నేడు అదే యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో పీహెచ్డీ పట్టా అందుకున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి అయ్యాక వైవాహిక జీవితాన్ని అనుభవిస్తూ, ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ తన కర్తవ్యాన్ని మరిచిపోకుండా పీహెచ్డీ పట్టా సాధించిన విజయలక్ష్మి పై తండావాసులు, సహచరులు, పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో విజయలక్ష్మి మాట్లాడుతూ నా పరిశోధనకు సహాయపడ్డ నా కుటుంబ సభ్యులకు, ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం



ఖమ్మం, వాస్తవ తెలంగాణ : ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును కేసీఆర్ ముక్కు నెలకు రాసినా ఆపలేరని, లక్షా పాతికవేల మెజారిటీ తో ఘన విజయం సాధిస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. తీన్మార్ మల్లన్న పై 100 కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వారు అంటున్నారని, గత ముఖ్యమంత్రి నియంత పోకడను, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించినందుకు, వేలెత్తి చూపినందుకే ఈ అక్రమ కేసులు బనాయించి, తిప్పిన పోలీస్ స్టేషన్ తిప్పకుండా.. జైల్లో పెట్టి పైశాచికానందం పొందారని అన్నారు. భార్యాబిడ్డలను హింసించారని.. కేసీఆర్ కు ఇంగిత జ్ఞానం లేదని, ఆయన తీరును సమ సమాజం హర్షించదని తెలిపారు. గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని, గట్టి పోటీ ఇచ్చారని.. కేసీఆర్ తిమ్మిని బమ్మి చేసి గట్టెక్కారని విమర్శించారు. ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు. బీజేపీకి ప్రజల కష్టాలు పట్టవుకేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మించి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఆ తర్వాత ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి.. ఉపాధి అవకాశాలను దెబ్బతీసిందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవని, ఈ లోకసభ ఎన్నికల్లో ఉన్న కొద్ది సీట్లూ ఊడతాయని చెప్పారు. శీనన్నా.. చట్టసభకు తీసుకెళ్లన్నా: తీన్మార్ మల్లన్న" అన్నా.. పొంగులేటి శీనన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించి.. చట్టసభకు తీసుకెళ్లన్నా.." అని ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని వేదికపై ఆప్యాయంగా కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్ తీన్మార్ మల్లన్న పట్ల కక్షపూరితంగా వ్యవహరించాలని, రోజుల తరబడి జైల్లో పెట్టి, భార్యా బిడ్డలకు మనశ్శాంతి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై వారి కుతంత్రాలు చెల్లబోవని అన్నారు. బీఆర్ఎస్ పట్టభద్రులను రోడ్డున పడేసిందని, వారి స్వార్థానికే ఈ ఉప ఎన్నిక వచ్చిందని తెలిపారు. సర్కారు బడిలో చదివి సేవ చేస్తున్న. బీఆర్ఎస్ వారు అమెరికా నుంచి అభ్యర్థిని దించారని, తాను చదివింది సర్కారు బడిలోనే అయినా వందమందికి విద్యా బోధన చేయిస్తున్నానని తీన్మార్ మల్లన్న అన్నారు. ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచానని, కేసులకు బెదరలేదని, ప్రాణం ఉన్నంతవరకు జనం బాటలోనే నడు-స్తానని అన్నారు. పట్టభద్రులు, ప్రజా సమస్యలను చట్టసభలో వినిపిస్తానని.. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, సీపీఐ నాయకులు దండి సురేష్, జెడ్పీటీసీ బెల్లం శ్రీను, ఎంపీపీ బోడ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, రైట్ చాయిస్ అధినేత మె%శీ%డెం కిరణ్, నాయకులు చావా శివరామకృష్ణ, నెల్లూరి భద్రయ్య, మద్ది మల్లారెడ్డి, కొడాలి గోవింద రావు, కొప్పుల అశోక్, వందలాదిమంది పట్టభద్రులు తదితరులు

# దొడ్డు వడ్లకు రూ. 500/- బోనస్ ఇవ్వాలి



**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి**
**అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్**
**ఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి కి సిపిఎం నాయకుల వినతి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 21 వాస్తవ తెలంగాణ న్యూస్ : దొడ్డు వడ్లకు రూ.500/- రూపాయలు బోనస్ ఇవ్వాలని అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల అదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ రోజు ఆర్డీవో అశోక్ చక్రవర్తి గారికి సిపిఎం నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం వడ్లకే బోనస్ రూ. 500 రూపాయలు ఇస్తామని ప్రకటించింది దీంతో దొడ్డు వడ్లు పండించే రైతులకు ఇవ్వమని చెప్పకనే జిల్లాలో నారాయణఖేడ్ ప్రాంతంలో అత్యధికంగా రైతులు దొడ్డు వడ్లని పండిస్తారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు ప్రభుత్వం దొడ్డువడ్లకు కూడా బోనస్ రూ. 500 ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పెద్ద ఎత్తున ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనడం లేదని అన్నారు దర్శన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు తడిచిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులను ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ సతీష్ అరుణ్ సంతోష్ ప్రశాంత్ అర్జున్ అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు బి కాన్షిరం ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షులు బస్వరాజ్ పాటిల్ నాయకులు విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు

# ఖేడ్ లో దివంగత మాజీ ప్రధాని భారతరత్న



**కీఎఎశేఎఎ రాజీవ్ గాంధీ గారి 33 వ వర్ధంతి వేడుకలు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 21 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి స్వగృహంలో మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గం శా-సనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు దివంగత మాజీ ప్రధాని భారతరత్న కీఎఎశేఎఎ రాజీవ్ గాంధీ గారి 33 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోజి రెడ్డి మాట్లాడుతూ...నవభారత నిర్మాత యువతకు ఆదర్శం భారతరత్న మాజీ ప్రధాని భారత దేశంలో ఐటీ రంగానికి పునాది వేసిన దూరదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్ సేట్ మున్సిపల్ వైస్ చైర్మన్. ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్. పండరి రెడ్డి. రాంచేందర్ మాజీ ఎంపీటీసీ లు. అంజిరెడ్డి %జుఖఎం% వైస్ చేర్మెన్ . శంకర్ ముదిరాజ్ తాలూకా సంగం అధ్యక్షులు. హన్మడ్లు కౌన్సిలర్ . ఈశ్వరప్ప. విఠల్ రావ్ పాటిల్ మాజీ సర్పంచ్ లు. రాజు సెట్ . మారుతి రావు సుబ్బుర్. బసవరాజ్.దత్తు సంగ్రామ్. అంజిరెడ్డి. సాయిరెడ్డి.జైపాల్ నాయక్. బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉ పాధ్యక్షులు. శివరాజ్.శివాజి పాటిల్. అశోక్ డీలర్.బాలకృష్ణ.జైపాల్ రెడ్డి.బాబు.నర్సిములు.ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి



కూసుమంచి వాస్తవ తెలంగాణ : కూసుమంచి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రివర్యులు పొంగులేటి.కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్.మాజీ ఎం.పీ.పీ వెంకట్ రెడ్డి .కూసుమంచి ఎం.పి.టి.సి మాదాసు ఉ పేందర్. గుండా దామోదర్ రెడ్డి.పేంద్ర అంజయ్య. సాజీద్ పాషా.సొందుమియా. చాట్ల పరుశురాం.కొండ మహిపాల్ తదితరులు

# తాగునీటి సమస్య పై నడుం బిగించిన రాజారం యువత.



**-పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించి త్రాగునీటి సమస్యకు పరిష్కారం.**
**-స్వంత ఖర్చులతో మోటారు కొనుగోలు.**

కూసుమంచి వాస్తవ తెలంగాణ: పాలేరు నియోజకవర్గం రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారిలి విలాఖలో తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో గత రెండు నెలలుగా మూడు మోటార్లు పూర్తిగా చెడిపోయి తాగునీటికి జనం ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజుల క్రితం గ్రామపెద్దలు రెండు మోటార్లు స్వంత నిధులతో ఏర్పాటు చేయగా సామ వారి బజార్లో సుమారుగా 100 కుటుంబాలు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న విషయం పత్రికల్లో చూసి గ్రామ యువకులు బాణాల వెంకట్ రెడ్డి, కొప్పుల ఉపేందర్ రెడ్డి, రంగాపురం బాలకృష్ణ గౌడ్, పేర్ల గణేష్, పేర్ల నాగయ్య, కందాళ క్రాంతికుమార్ తదితరులు ముందుకు వచ్చి చందాలు వేసి ఈరోజు కొత్త మోటార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపెద్దలు సామబజార్ ప్రజలు యువతను అభినందించారు.

# రాజకీయ తరగతులకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

ఖమ్మం వాస్తవ తెలంగాణ : గోకినేపల్లి వెంకటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి మే 19, 20 న వైరా పట్నంలో అమరవీరుల నగర్ మిట్టపల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు విజయవంతంగా జరగటానికి ఆర్థికంగా హార్దికంగా సహకరించిన పట్టణ ప్రముఖులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు పార్టీ జిల్లా కమిటీ వైరా డివిజన కమిటీల నుండి అత్యాక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వ-రరావు, వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే నెలలో ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీపార్టీ కార్యకర్తలు, సభ్యులు నిర్వహించిన సన్నాహ క జనరల్ బాడీ లకు హాజరైనారని, అదేవిధంగా క్లాసుల ఏర్పాట్లలో, వంటావార్పు నిర్వహణలో శ్రమకోర్చి పని చేశారని, వారిలో ఐఎఫ్టియు, పిఓడబ్ల్యు,పివైఎల్, ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్ , పిడిఎస్యు




కార్యకర్తలు కృషి చేశారని వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు

# యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన బానోత్ సాయి

**ప్రతి పుట్టినరోజుకు ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం సంతోషం: బానోతు సాయి**

కూసుమంచి వాస్తవ తెలంగాణ : మండలంలోని గోరిలపాడు తండా గ్రామానికి చెందిన బానోత్ సాయి తన జన్మదినం సందర్భంగా అదే తండాకు చెందిన యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ..యువత క్రీడా రంగాల్లో ముందుకెళ్లాలని భావించి క్రికెట్ కిట్లను అందజేయడం జరిగిందని, తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ విందు, వినోదాలకు దుబారగా ఖర్చు చేసే బదులు ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలని దృక్పథంతో యువతకు కిట్లను పంపిణీ చేశానని అందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రతి గ్రామాల్లో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రీడల్లో ముందుండాలని అన్నారు. అనంతరం



క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి యువకుల్లో ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో నూతనంగా బీబీఏ, బిటెక్ సీఎస్-డేటా సైన్స్ కోర్సులు




ఆర్మూర్ మే21, వాస్తవ తెలంగాణ న్యూస్ : క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో నూతనంగా బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్(బీబీఏ) మరియు బిటెక్ సిఎస్ డేటా సైన్స్ కోర్సులకు ఏఐసిటిఈ నుండి అనుమతి, త్వరలో కౌన్సిలింగ్ ఉంటాయని తెలియజేయడం జరిగింది. స్థానిక క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆర్మూర్ నందు నూతనంగా ఈ సంవత్సరం నుండి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) మరియు బిటెక్ సీఎస్-డేటా సైన్స్ కోర్సులకు అఖిల భారతీయ సాంకేతిక విద్యా మండలి న్యూ ఢిల్లీ నుండి అనుమతి లభించిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. ఇట్టి కోర్సు పరిమిత కాలేజీలో మాత్రమే అనుమతి లభించడం అందునా క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కి అనుమతి రావడం గొప్ప విశేషంగా తెలియజేస్తున్నాము. కావున నిజామాబాద్ స్థానిక విద్యార్థులతో పాటు నిర్మల్, జగిత్యాల్, కామారెడ్డి, విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మకమైన బి.బి.ఏ మరియు బిటెక్ సిఎస్ డేటా సైన్సెస్ కోర-్సుల్లో చేరి మంచి ఉపాధి అవకాశాలని పొందగలరని తద్వారా వారు కెరీర్ లో ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆశిస్తూ, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలపడం జరిగింది.

# చివరిగింజ వరకు కొనుగోలు చేస్తాం



**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 21 వాస్తవ తెలంగాణ న్యూస్ : ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని, తాము వర్షాలకు తడిచిన ధాన్యం కూడా కొంటున్నామని, ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని భట్టి చురకలంటించారు. 15 రోజులు ముందుగానే ధాన్యం కొంటున్నామని, గతంలో కంటే ఎక్కువగా 7215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఎక్కువగా తాము ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం జరగకుండా చూస్తామని, చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా, నిశ్చింతగా ఉండాలని భట్టి స్పష్టం చేశారు. నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, వాతావరణ శాఖ సూచనలను రైతులకు అందించాలని, వర్షసూచనపై ఎప్పటికప్పుడు రైతులకు

# దివంగత మాజీ ప్రధాని భారతరత్న

వాస్తవ తెలంగాణ న్యూస్ : కీఎఎశేఎఎ రాజీవ్ గాంధీ గారి 33 వ వర్ధంతి సందర్భంగా కూసుమంచి లోని మినీ గాంధీభవన్ (మహమ్మద్ హాఫీజుద్దీన్ గారి నివాస గృహం) వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్ బెల్లంకొండ వెంకన్న పెంద్ర అంజయ్య షాబీర్ పాషా. బొంగా నాయక్. సైదా నాయక్. మంచా నాయక్. షేక్ నాగుల్ మీరా. మునగంటి రాములు.కిషన్ నాయక్. లింగా జాదవ్ తదితరులు



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028